

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## త్వరితగతన పరిశ్రమలకు మౌలిక వసతుల ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్ జనవరి 21, ప్రభాతవార్త** జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు మౌలిక వసతులను త్వరితగతన కల్పించాలి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లాస్థాయి పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో 14 మంది పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని, ఈ పరిశ్రమలన్నింటికి అవసరమైన మౌలిక వసతులను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వసతి, విద్యుత్ మొదలైన కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అలాగే ఉద్యమ్ పోర్టల్ లో అన్ని యూనిట్లను నమోదు చేయాలని సూచించారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వారికి ఈపీఎఫ్ రిజిస్ట్రేషన్ కూడా తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈపీఎఫ్ రిజిస్ట్రేషన్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పరిశ్రమల శాఖ జిఎం గణపా చంద్రశేఖర్, ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, ఖాదీ వికాస్ బోర్డు డిడి ప్రసన్నలక్ష్మి, ఆర్డీవోలు అనూష, పావని, వివిధ శాఖల అధికారులు పలు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్‌లపై తరచూ తనిఖీలు తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 21, ప్రభాతవార్త** జిల్లాలోని స్కానింగ్ సెంటర్‌లపై సంబంధిత శాఖ అధికారులు తరచూ తనిఖీ చేసి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా కలెక్టర్, ఛైర్మన్ జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ వారి అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు.

**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ శుక్ల మాట్లాడుతూ**

గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కానింగ్ సెంటర్ల విషయంలో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొత్తగా రెండు స్కానింగ్ సెంటర్లు, రిజిస్ట్రేషన్ రెన్యువల్కు సంబంధించి మూడు స్కానింగ్ సెంటర్లకు అదేవిధంగా పర్మిషన్ మోడిఫికేషన్ సంబంధించి ఏడు స్కానింగ్ సెంటర్ లకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. అదే విధంగా అసిస్టెంట్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (సాంకేతిక సహాయ పునరుత్పాదన సెంటర్లు)కి సంబంధించి మూడు సెంటర్లకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారిణి డాక్టర్ సుజాత, పోలీసు శాఖ నుంచి టీవీ సుబ్బారావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆండాళ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి కవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నెల్లూరు కార్పోరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనలతో నెల్లూరు కార్పోరేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోనున్నామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రకటించారు. స్థానిక 39, 40వ డివిజన్లు మూలాపేట ప్రాంతంలో మొక్కల పెంపకం, ఎండ్‌టు ఎండ్ సిసి రోడ్ల నిర్మాణం పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ మూలాపేట ప్రాంతం తన రాజకీయ ప్రస్తావానికి జన్మనిచ్చిన ప్రాంతమని తెలిపారు. తాను ప్రజల సహకారంతో వివిధ హోదాల నుంచి ఎదిగి ప్రస్తుతం ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మంత్రి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో జూన్ 12నాటికి నగర వ్యాప్తంగా పచ్చదనం సిసిరోడ్ల నిర్మాణం శానిటేషన్, విద్యుత్ వీధిదీపాలు, తదితర మౌళిక వసతులను కల్పించి కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనకు నిదర్శంగా అభివృద్ధిని ప్రజలకు చూపబోనున్నామని స్పష్టం చేశారు. రూ.20లక్షలతో మొక్కలు పెంపకం, ఎన్‌క్యాప్ స్కీమ్ కింద రూ.60లక్షలతో సిసిరోడ్ల నిర్మాణం పనులను నాణ్యతతో పూర్తియ్యేలా చేపడుతున్న తెలిపారు. కమిషనర్ నందన్ మాట్లాడుతూ సిసిరోడ్ల నిర్మాణానికి, మొక్కల పెంపకానికి రోడ్ల ఆక్రమణలను తొలగించి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేసుకొంటున్న వారికి తోపుడు బండి, వాహనాల ద్వారా నిర్వహించుకోవాలని సూచించారు. కార్పోరేట్ నాగరాజు, టిడిపి నాయకులు అన్నంగి ప్రసాద్, నాని, మనోహర్, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షులతో ప్రసన్నకుమార్ రెడ్డి సమీక్ష సమావేశం



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** గ్రామ స్థాయి నుంచి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ కమిటీల ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ కమిటిల ఏర్పాటు టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జి మద్దిల గురుమూర్తి సూచనల మేరకు మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర శిథిద సభ్యులు నల్లపరెడ్డి నేడు నెల్లూరు లోని వారి నివాసంలో కోవూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది..

## మండల సర్వసభ్య సమావేశం



**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గురవయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు. పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గురవయ్య మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఊటుకూరు యామిని, వైస్ ఎంపీ పి.మానం ఇంద్రాణి, పలు శాఖల అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 60.840 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి 21 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయానికి 60.840 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 700 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 150 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 250 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1310 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1710 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## రూ.8.74 కోట్లతో శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధి

### కార్పొరేషన్ సహకారంతో 100 ఎకరాల్లో సోలార్ పవర్ ప్రాజెక్ట్

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నెల్లూరు రూరల్, జనవరి21ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.8.74 కోట్ల నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఆలయానికి చేరుకున్న మంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థాన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనేక ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రమని, భక్తుల సౌకర్యాలే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. తొలి దశలో రూ.8.74 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ప్రారంభించి ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తామని తెలిపారు. దేవస్థానానికి చెందిన 1176 ఎకరాల భూముల్లో 100 ఎకరాలను వినియోగించి నెల్లూరు నగర కార్పొరేషన్ సహకారంతో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి అవసరమైన అన్ని అనుమతులు జారీ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని, నేడు ప్రభుత్వం నుంచి భారీ నిధులు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆలయ అభివృద్ధికి నిధులు కోరిన వెంటనే స్పందించి మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

❖ నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అలాబక్షు, మండల కోఆప్షన్ మెంబర్ మీరామొహిద్దీన్, దేవరపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డి, దేవస్థానం కమిటీ సభ్యులు ముత్యంశెట్టి శీనయ్య, చెరుకూరు సింహాద్రి, మురళి, దుబ్బుగుంట కిష్టయ్య, తోడేటి మురళి, టిడిపి నాయకులు వేమిరెడ్డి నారాయణ రెడ్డి, తాటిపర్తి బాబు, సుధాకర్ రెడ్డి, టి. వెంకటేష్, గుంజి అంకుల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సమయపాలనపై సీరియస్ యాక్షన్

- సమయ నియమం పాటించకపోతే చర్యలు తప్పవు డీఆర్వో ఆదేశాలు
- సెక్షన్‌లో ఉద్యోగులకు ఏఓ క్లాసు - మారని సీసీల వ్యవహార శైలి
- కలెక్టరేట్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు విధులు




**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 21, ప్రభాతవార్త** గతంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది అందరూ సమయానికి రావాలని డిఆర్ఓ ఎన్. విజయకుమార్ సర్క్యులర్ జారీ చేసిన ఏమాత్రం పట్టించి పట్టించుకున్నట్టు కొందరు ఉద్యోగస్తులు ఆ సర్క్యులర్‌ని కొట్టి పడేశారు. మరల సమయపాలన విషయం తాజాగా తెరమీదకి వచ్చింది ఈసారి అంతకు భిన్నంగా సర్క్యులర్ అందరికి సమయానికి రాకుంటే చర్యలు తప్పవని బుధవారం సెక్షన్ వారీగా అందరిని పిలిచి ఏఓ టీ.విజయ్ కుమార్ ఉద్యోగస్తులను మందలించారు కలెక్టరేట్లో కొందరు ఉద్యోగులు సమయ నియమం పాటించకపోవటం తో కార్యాలయ పనితీరు ఇబ్బందికరంగా మారినట్లు తెలుస్తోంది. కలెక్టరేట్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు విదులు నిర్వహించాల్సి ఉంది. కాని కొందరు ఉద్యోగులు నిర్ణీత సమయంలో కాకుండా ఇష్టమొచ్చినట్లు విధులకు హాజరౌతున్నారు. కొందరు ఉదయం 11 గంటల పైన కొందరు 11.30 గంటలకు విదులకు హాజరౌతున్నారు. అంతే కాకుండా సాయంత్రం పూట నిర్దేశిత సమయం 5 గంటల కంటే ముందుగానే వెళ్లిపోతున్నట్లు సమాచారం. దీంతో క్రమ శిక్షణ ఆ కార్యాలయంలో కొరవడినట్లు అధికారులు గుర్తించారు. కచ్చితంగా సమయ నియమం పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ కుమార్ కలెక్టర్ సూచనలతో ఉద్యోగులకు గత సెప్టెంబరు నెలలోనే ఆదేశాలు జారీ చేశారు. అయినా కొందరు ఉద్యోగులు ఇప్పటికీ కలెక్టరేట్లో విదులకు హాజరు కావటంలేదు. దీంతో చివరి హెచ్చరికలలో భాగంగా బుధవారం కలెక్టరేట్ పరిపాలనాధికారి ఉద్యోగులను తన చాంబర్కు పిలిపించి విదులకు ప్రభుత్వ నిర్ణయించిన సమయం ప్రకారం హాజరు కావాల్సిందేనని తెలియచేశారు. ఇందుకు కొందరు ఉద్యోగుల నుంచి సరైన సమాదానం అక్కడ కొరవడినట్లు తెలిసింది.

**మాకు జీతం వస్తుంది చాలు..**

కలెక్టరెట్ ఉద్యోగులకు పేసియల్ హాజరు అమలులో ఉంది. ఈ పేషియల్ యాప్ హాజరు ప్రకారం జీతాల బిల్లు తయారు చేయాలి. హాజరులో తేడా వున్నా, హాజరు తగ్గినా జీతంలోనుంచి మినహా ఇంచాలి. కాని కలెక్టరేట్ ఉద్యోగుల విషయంలో పేషియల్ హాజరు చిన్నా హాజరు తగ్గినా జీతంలోనుంచి మినహా ఇంచాలి. దాని కలెక్టరట్ ఉద్యోగుల విషయంలో పేషియల్ హాజరు ప్రకారం కాకుండా, మామూలుగానే జీతాల బిల్లులు తయారు చేస్తున్నారు. ఉద్యోగులకు పూర్తి జీతం చెల్లిస్తున్నారు. దీంతో ఉద్యోగులు కొందరు ఇష్టా రాజ్యంగా సమయం నియమం పాటించకుండా కలక్టరేట్ విధులకు హాజరౌతున్నారు. అంటే కలెక్టరేట్ ఉద్యోగులకు ఫేషియల్ యాప్ అదికారికుగా ఉన్నా లేనట్లే ఫేషియల్ హాజరు ఎప్పుడు వేకున్నా జీతం రూపాయి కూడా తగ్గకుండా వస్తుందని కొందరు ఉద్యోగులు భావిస్తూ, విధులకు ఇష్టమొచ్చినట్లు హాజరౌతున్నారనేది సమాచారం పేషియా హాజరు ముఖ్య ఉద్దేశ్యం సమయ నియమం ప్రకారం విధులకు హాజరు కావటానికి, హాజరు వేసుకోక పోతే జీతంలో కోత విధింపు కోసం కాని కలెక్టరేటి ఉద్యోగులకు పేషియల్ హాజరులో జీతం కోత లేదు. పూర్తి జీతం అందుతోంది.

**అందరు నిర్లక్ష్యమే...**

కలెక్టరేట్‌లో ఎందరో ఉద్యోగులు ఉన్నారు. పలు సెక్షన్లు ఉన్నాయి. భూ సమస్యలకు ఇతర సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్లకు ప్రజలు ప్రతి రోజు వస్తుంటారు సంబందిత సెక్షన్లకు వెళ్లి తమ సమస్య పరిష్కార మయిందా, లేదా అని అడిగితే కొందరు ఉద్యోగులు నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. దీంతో వారు ఉద్యోగుల నిర్లక్ష్యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళుతున్నారు. అయినా వారి నిరక్ష్యంలో మార్పులేనట్లు తెలుస్తోంది. కలెక్టర్ అధికారులు ఉద్యోగులకు అనేక సూచనలు చేస్తూనే వున్నారు. జిల్లా నలుమూలల నుంచి ఆర్జీదారులు సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కు వసా రని, వారిని మర్యాదపూర్వకంగా పలకరించి సమాధానం ఇవ్వాలని సూచిస్తున్నారు. కాని కొందరు ఉద్యోగులలో ఏమాత్రం మార్పులేదు విధులలో సమం నియమమూ లేదు. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే ఉన్నారు. ఇలాంటి వారి పట్ల కలెక్టరేట్ అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో కలెక్టర్.

**తీరు మారని సీసీల వ్యవహార శైలి**

దేవుడు కరుణించినా పూజారి వరం ఇవ్వనన్నట్టు ఆ కోణంలో సీసీల తీరు మారిపోయింది కలెక్టర్, జెసి అనుమతించిన సీసీలు కలవనివ్వకుండా చేస్తున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీలు మరి ఫోన్లు కూడా ఎత్తే పరిస్థితిలో లేరు, జిల్లా అధికారులు సైతం ఇక్కడ సీసీలతో అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. సామాన్య ప్రజలు అయితే గంటలు గంటలు కలెక్టర్ పేషిలో కూర్చునే పరిస్థితి జిల్లా కలెక్టర్లు మారిన మారని సీసీలు మారలేదు గత నాలుగు సంవత్సరాలుగా కుర్చీకే పరిమితమైన కలెక్టర్ సిసి సాధారణంగా ఒక డిప్యూటీ తహసీల్దార్ హోదా ఉన్న వ్యక్తిని కలెక్టర్ సీసీ గతంలో ఉండేవారు డిప్యూటీ తాసిల్దార్ జిల్లా అధికారులకుగానీ వచ్చిపోయే పిటీషనర్స్ గాని సానుకూలంగా కలెక్టర్ వద్దకు సమస్య చేరవేసేవారు కానీ ఇప్పుడున్న సీసీ సీనియర్ అసిస్టెంట్ కావడంతో సెక్షన్ల ఉద్యోగస్తులకు పరిమితం అయిపోయారు. కనీసం జిల్లా అధికారులకు కూడా మర్యాద ఇవ్వడం లేనని జిల్లా అధికారులు గుసగుసలాడుతున్నారు. సరైనా సమాచారం ఇవ్వడం లేదని, కనీసం ఫోను కుడు స్పందనడం లేదని తెలుస్తుంది. గత నాలుగు సంవత్సరాల్లో నలుగురు కలెక్టరు మారిన ఇతను ఇక్కడ, స్థిర పడిపోయాడు. ఇతనే కొనసాగించడం గమనార్హం. ఇతనుంటే కొంతమంది, ఉద్యోగస్తులకు రాజ భోగాలు ఉండడంతో ఇతన్నే అక్కడ సీటుకి పరిమితమయ్యేలా చూస్తున్నారు. కలెక్టర్ కొంత మంది పై చర్యలు తీసుకోమని ఆదేశాలిచ్చినా ముందుగా, కొంతమంది ఉద్యోగస్తులకు వాళ్లకీ వాట్సాప్ ద్వారా సమాచారం వెళ్ళిపోతుంది. దీంతోపై అధికారులు వారికి కూడా ఏమీ అనలేని పరస్థితి నెలకొంది. ఇకనైనా కలెక్టర్ పేషీలో జరిగే కార్యక్రమాలలో పర్యవేక్షించి నూతన సీసీని నియమిస్తారేమో వేచి చూద్దాం.

**చర్యలు తీసుకుంటాం. ఎన్. విజయకుమార్, జిల్లా రెవెన్యూ అధికారి**

కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం విదులకు హాజరు కావాలి. సమయ నియమం పాటించక పోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కలెక్టర్ సూచనలతో సమయ నియమం పాటించాలని ఆదేశాలు జారీ చేశాం.

## వైద్యవృత్తికి వన్నె తెచ్చిన డాక్టర్ రామ్




**కావలి, జనవరి 21 ప్రభాతవార్త :** సమాజంలో వైద్యవృత్తికి వన్నెతెచ్చిన డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి(డాక్టర్ రామ్) వైద్యులకు ఆదర్శప్రాయులని కావలి వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ మహేష్ తెలిపారు. పట్టణంలోని వెంగళరావు నగర్ అర్బన్‌హెల్త్ సెంటర్‌లో బుధవారం డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో ఈ ప్రజావైద్యులు డాక్టర్ రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ మాట్లాడుతూ పేదలకు వైద్యసాయం అందించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని జీవితాంతం వైద్యసేవలు అందించిన గొప్ప వైద్యులు డాక్టర్ రామ్ అని తెలిపారు. డివిజన్ లింగ నిర్ధారణ నిషేద చటటం సలహా కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో పేద ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందిస్తూ వైద్యవృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ రామ్‌ను నేటి వైద్యవిద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజం కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రామ్ సెంటర్ ఛైర్మెన్ దొడ్ల మనోహర్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. డాక్టర్ రామ్ విడవలూరు మండలం అలగానిపాడులో జన్మించి జీవితాంతం పేద ప్రజలకు వైద్యసేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది బి.ప్రియాంక, ఎస్.మయూరి, ఎం.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డిని పరామర్శించిన బోగోలు నేతలు



**బిట్రగుంట జనవరి 21 ప్రభాతవార్త** కావలి మాజీ శాసనసభ్యులు వైసీపీ నియోజకవర్గపు ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని బుధవారం మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ ఆధ్వర్యంలో నేతలు కలిసి ఆయన ను పరామర్శించారు. ఇటీవల రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బైపాస్ సర్జరీ చేయించుకుని సుదీర్ఘవిరామం తర్వాత కావలి లోని అయన స్వగృహం కు విచ్చేసిన సందర్భంగా అయన ఆరోగ్యక్షేమలు అడిగి తెలుసుకొన్నారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. రామిరెడ్డి ని కలిసిన వారిలో ఎంపీటీసీ సభ్యులు ఏకె సుందరరాజ్, మేకల శ్రీనివాసులు, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, నేను దీనిని అద్భుతంగా నిర్మించదలిచాం

- పది కాలాల పాటు నిలబడాలని, ఉపయోగపడాలని ప్రతి విషయాన్ని సూక్ష్మంగా గమనించి చేస్తున్నాం
- అందుకే నిర్మాణం ఆలస్యం అయింది
- దీనిని అద్భుతమైన స్మారక చిహ్నంగా మార్చి ప్రజలకు అంకితం చేస్తాం
- షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్



**నెల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త - వైద్యం** నగరంలోని బారా షహీద్ ప్రాంగణంలో నిర్మించదలచిన షాహి మసీదు రీ ఇంజనీరింగ్ పనుల్లో భాగంగా ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో ఈ మసీదు నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశామని వైసీపీ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని తెలిపారు. మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, నేను దీనిని అద్భుతంగా నిర్మించదలిచామని అందుకే ఆలస్యమైందని తెలిపారు. రంజాన్, బక్రీద్, రొట్టెల పండుగకు దీనిని ఎక్కువగా ఉపయోగిస్తామని తెలిపారు. గతంలో షెడ్డు వేయదలచి నిర్మాణం ప్రారంభించారని, ఇప్పుడు దానిని స్లాబ్ కింద మార్చేందుకు రీ ఇంజనీరింగ్ చేస్తున్నామని తెలిపారు. టూరిజం డెవలప్ చేసేందుకు, దీనిని అద్భుతమైన స్మారక చిహ్నంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పది కాలాల పాటు నిలబడాలని, ఉపయోగపడాలని ప్రతి విషయాన్ని సూక్ష్మంగా గమనించి చేస్తున్నామని అందుకే ఆలస్యం అయిందని తెలిపారు. మసీదు నిర్మాణానికి జీఎస్టీలతో కలిపి 16.5 కోట్లు అవుతుందని దీనిని త్వరితగతిన ప్రారంభిస్తామని గతంలో లాగా నిర్మాణం ఆగదని మాక్సిమం ఒక నెలలోపు టెండర్లు పిలుస్తామని తెలిపారు. స్ట్రక్చరల్ డిజైన్ల వల్ల ఆలస్యమైందని త్వరితగతిన పూర్తి చేసి అద్భుతమైన స్మారక చిహ్నంగా మార్చి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. వారితో పాటు జిల్లా మైనార్టీ అద్యక్షులు మైనుద్దిన్, ఇంతియాజ్ ఉన్నారు.

## అంగన్‌వాడీల్లో ఆరోగ్యమస్తు

**సిడిపిఓ మునికుమారి**



**కోట,జనవరి 21 ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కోట సిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ మునికుమారి చెప్పారు. ఆమేరకు కోట మండలంలోని అంగన్‌వాడి కేంద్రాలకు బుధవారం కిట్లును ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు కాలానుగుణ వ్యాదుల చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడటం సర్వసాధారణమని చెప్పారు.జ్వరానికి,దగ్గు, జలుబు నీళ్ల విరేచనాలు తదితరాలకు మందులను అందచేయడం జరిగిందన్నారు. మందులు ఎలా పని చేస్తాయి, ఏ మెతాదులో ఉపయోగించాలో అవగాహన కల్పించారు.పారాసిటమల్, సిరప్, నియోమైసిస్, అయింట్‌మెంట్ బెంజైల్, బెంజోయోటో,క్లోర్‌ఫెనర్,కాటన్,రోలర్ బ్యాండేజ్ పోవిడన్, ఆయెడిన్ మందులు ఉంటాయని ముని కుమారి వివరించారు.

## శ్రీనివాస్‌సత్రం బీచ్ మూసివేత



**కోట,జనవరి 21 ప్రభాతవార్త** కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని శ్రీనివాససత్రం బీచ్‌ను తాత్కలికంగా మూసివేసినట్లు ఎస్.ఐ.పవన్‌కుమార్ చెప్పారు. ఆమేరకు డిఎస్‌పి ఆదేశాల మేరకు ఆబీచ్‌కు వేళ్లే రహాదారి దాటి వేళ్లకుండా జేసిబి సహయంతో గుంటలు తవ్వేంచారు. ఇటివల కాలంలో సముద్రంలో సుడి గుండాలు ఎక్కువగా ఉండటంతో సందర్శకులుకు తెలియకపోవడంతో ప్రమాదాలకు జరుగుతున్నాయని చెప్పారు. గత మూడు రోజుల కిందట ఇద్దరు యువకులు మృతి చెందారని చెప్పారు. ఈక్రమంలో తాత్కలికంగా సందర్శకులు వాహనాలు రాకుండా ఉండేందుకు గుంటలు తీయించినట్లు ఎస్.ఐ పవన్ కుమార్ చెప్పారు. అంతక ముందు గూడూరు డిఎస్‌పీ గీతాకుమార్ కూడా ఈ రహాదారని పరిశీలించి వేళ్లారు. ఎస్ఐ తో పాటు మైరన్ ఎస్ఐ.శివసౌమ్య కూడా పర్యేవేక్షించారు.

## రమేష్‌రెడ్డిని పరామర్శించిన జర్నలిస్టులు



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** ఉదయగిఇ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్‌రెడ్డిని బుధవారం ఉదయగిరి జర్నలిస్టులు సీతారాంపురం మండలం బసినేనిపల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. తాజాగా రమేష్‌రెడ్డి కారు ప్రమాదానికి గురయ్యారు. ఈ సందర్బంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఇది పునర్జమ్మ అని తెలిపారు. మనిషిలోనే దేవుని చూడాలి అన్న అవధూత కాశి నాయన మాటలు పాటిస్తున్నానని ఆయన పునర్జన్మ ప్రసాదించారని అదే విధంగా ప్రమాదం జరిగిన వెంటనే అన్ని విధాలుగా సహకరించి క్షతగాత్రులను బయటకు తీసి ప్రాణాలు కాపాడిన సీతారాంపురం సబ్ ఇన్‌స్పెక్టర్ మేలు మరులేమని ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవ కోసం భారతీయ జనతా పార్టీ కోసం పని చేస్తానని కులం మతం ప్రాంతం అనేది లేకుండా ప్రతి ప్రాణికి ఆకలి ప్రతి ప్రాణిలోనూ దేవుడు ఉన్నాడని చెప్పిన కాశీ నాయన మాటలను జీవితాంతం ఆచరిస్తానని ఆయన పేర్కొన్నారు.

## మద్దెలమడుగు సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు



**రాపూరు,జనవరి21ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని నాలుగురోడ్ల కూడలి అయిన మద్దెలమడుగు సెంటర్‌లో వున్న ఫైలాన్‌పై మంగళవారం రాత్రి తెలుగుదేశం పార్టీ అభిమానులు నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గియ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.మండల కేంద్రమైన రాపూరులో సోమశిల, కండలేరు వంటి తెలుగుగంగ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి ఈ ప్రాంత మెట్ట భూములను డెల్టా భూములగా మార్చిన ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల మండలంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విగ్రహాన్ని తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు, రాపూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు,ఎ.మస్తాన్ నాయుడు, పచ్చా నరేష్,ఎస్.డీ ఖాజా మోహిద్దీన్‌ల ఆధ్వర్యంలో స్వర్గియ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

## రైతులకు పొలంబడి పథకం పై అవగాహన ఏడిఏ అనిత



విడవలూరు,జనవరి 21 ప్రభాతవార్త:మండలంలోని విడవలూరు, ఊటుకూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం కోవూరు ఏడిఏ అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు వేరుశనగ పంటలో తీసుకోవలసిన మెలకువలను వివరిస్తూ పొలంబడి పథకం గురించి వివరించడం, విడవలూరు లో 100% శాతం సబ్సిడీలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం కింద బ్రోమోడైల్ మందు రైతులకు పంపిణీ చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వేరుసెనగలో కలుపు నివారణ గురించి వివరిస్తూ వేరుసెనగ ఎదుగుదలకు వాటర్ సాల్యుబుల్ ఫర్టిలైజర్స్ వేసుకోవాలని సూచించారు. అదే ప్రకారము ఫార్మర్ రిజిస్ట్రేషన్ కాని రైతుల జాబితా ఆర్ఎస్కే లలో అందుబాటులో ఉన్నదని ఫార్మర్ రిజిస్ట్రేషన్ లేని రైతులు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. టెక్నీకల్ ఏవో మేరీ కమల, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మీ, వి ఏ ఏ ప్రవీణ్, చెంచు లక్ష్మి, విష్ణు ప్రియ, సు భాషిణి, రైతులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని పరామర్శించిన

**ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-విద్య :** ఇటీవలే గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని కావలిలోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ శాసనసభ్యులు, వైసీపీ కావలి నియోజకవర్గ సమన్వయకర్త రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు సిటీ వైసిపి నేతలతో కలసి.. వెళ్ళి పరామర్శించి వారి యోగక్షేమాలు గురించి మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతాప్ కుమార్ రెడ్డి త్వరగా కోలుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు సిటీ నేతలను చంద్రశేఖర్ రెడ్డి పరిచయం చేశారు



## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన




**అనుమసముద్రంపేట, జనవరి21 ,ప్రభాతవార్త:** రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. ఆయన బుధవారం 37వ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డుభద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనపరచిన చరణ్‌తేజ్, షహనాజ్‌బాను, గౌరీనాథ్ లకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం ఎంవిఐ రాములు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని విద్యార్థులందరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని,రోడ్డు భద్రతకు సంబంధించి తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్రవాహనాల్లో వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ వేసుకోవాలని, ఆటోల్లో వెళ్ళేటప్పుడు ఎక్కువమంది వెళ్ళరాదని, ట్రాక్టర్‌లో వెనుకవైపు బోర్‌తీసి ఉన్నప్పుడు అందులో ప్రయాణించరాదన్నారు. ఎవరైనా వాహనదారులు నియమ నిబంధనలు పాటించనప్పుడు విద్యార్థులు వారికి తెలియజేయాలన్నారు. 18సంవత్సరఅలు దాటని పిల్లలు వాహనాలు నడపరాదని, 18సంవత్సరాలు నిండినాక లైసెన్సు పొంది వాహనాలు నడపాలన్నారు. ఎంవిఐ స్క్వాడ్ సి.హెచ్.రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాధులు సహజ మరణాలకన్నా ఎక్కువ మంది ప్రమాదాల్లో చనిపోతున్నారని ఈ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలు అవగాహన కలిగి వాహనాలను నడపాలన్నారు.ప్రధానోపాధ్యాయులు వి.రుక్మిణి మాట్లాడుతూ రవాణాశాఖ అధికారులు చెప్పినట్లు విద్యార్థులు అవగాహన చేసుకొని తమ తల్లిదండ్రులకు తెలియజేసి వాహనాల్లో వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని ప్రజలు పశు భీమా పథకాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గండిపాలెం పశువైద్యాధికారి ఎస్వీఎస్ రాఘవేంద్ర శర్మ కోరారు. ఆవులు లేదా గేదెలకు రూ.15వేల బీమా పరిహారానికి మొత్తం ప్రీమియం రూ.960 కాగా ప్రభుత్వ వాటా రూ.816 ఫోన్ పాడి రైతులు రూ.149 చెల్లించాలని చెప్పారు. అలాగే రూ.30వేల బీమా మొత్తం ప్రీమియం 1,920 కాగా ప్రభుత్వ వాటా రూ.1,631 పోగా రైతులు రూ.298 రూపాయలు చెల్లించాలన్నారు. రైతులు విషయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గణతంత్ర దినోత్సవ పేరెడ్లో ఉదయగిరి కోటకు చోటు



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగే శకటాల ప్రదర్శనలో ఉదయగిరి కోటకు మొదటి సారిగా చోటు దక్కనుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఉదయగిరి దుర్గానికి ఇప్పటికైన గుర్తింపు లభించినందుకు నెల్లూరు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఇటీవల జరిపిన అధికారుల సమీక్షా సమావేశంలో ఈ ఏడాది రిపబ్లిక్ డే ఉత్సవాల్లో వివిధ శాఖల శకటాలతో పాటు పర్యాటక శాఖకు చెందిన శకటం ప్రదర్శనలో పెట్టాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పర్యాటక శాఖ అధికారి ఉషశ్రీ తమ శాఖ శకటం సిద్ధపర్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలను పర్యాటక శాఖ శకటంలో చోటు కల్పించనున్నారు. ముఖ్యంగా శకటంలో మైపాడు బీచ్, ఉదయగిరి కోటకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. 3డి రూపంలో ఉదయగిరి దుర్గం సిద్దపర్చి, ప్రాముఖ్యత గల చారిత్రక కట్టడాల నమూనాలను రూపొందించి దుర్గంపై కనిపించేలా అమర్చనున్నారు. ఉదయగిరి పట్టణంలోని ప్రముఖ ప్రాచీన కట్టడాలు శ్రీ రంగనాయకుల ఆలయం, కృష్ణాలయం దుర్గంపై గల పెద్ద మసీదు, కోట బురుజులు తదితర కట్టడాలు కనిపించేలా శకటంలో ప్రదర్శించనున్నారు. నెల్లూరు పట్టణంలోని ప్రముఖ డిజైనరు సూర్య ప్రకాష్, ఉదయగిరికి చెందిన చర్రి పరిశోధకుడు మహమ్మద్ ఖాజా సహకారంతో పర్యాటక శాఖ అధికారులు జిల్లా పర్యాటక శాఖ శకటం సిద్ధం చేస్తున్నారు. పర్యాటక శోభ ఉట్టిపడేలా అత్యంత ఆకర్షణీయంగా శకటం రూపుదిద్దుకుంటోంది.

## పేదలకు సేవ చేయడమే లక్ష్యం ఏఆర్డి డైరెక్టర్ బషీర్



**కొడవలూరు, జనవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వినాయక గిరిజన కాలనీలో మెంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన కుటుంబాలకు ఏఆర్డి సంస్థ డైరెక్టర్ బషీర్ నేతృత్వంలో పేద ప్రజలకు తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, టిడిపి నాయకులు కరకట మల్లికార్జున్ ల చేతుల మీదుగా హైజిన్ కిట్లు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పేద గిరిజనుల కోసం దోమల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని దోమతెరలు, టార్చ్ లైట్లు వంటి అత్యవసర సామాగ్రిని ఏఆర్డి డైరెక్టర్ బషీర్ పంపిణీ చేయడం,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలంటే మంచి మనసు ఉండాలి, ఇప్పటికే గిరిజన కాలనీలో పలుమార్లు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సహాయం చేయడం జరిగిందని ఆమె ఏఆర్డి డైరెక్టర్ బషీర్ ను అభినందించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ మండలంలోని గండవరం కొత్త కాలనీ40, వినాయక 25, కోదండరామిరెడ్డి కాలనీలా 15 కుటుంబాలకు కిట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. కోవూరు నియోజకవర్గంలో మంచి మనసున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆమె ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా కోవూరును అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుపోతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరకట మల్లికార్జున్, గ్రామ వీఆర్వో ప్రియదర్శిని, ఏఆర్డి ప్రాజెక్టు కోఆర్డినేటర్ హుస్సేన్, యాక్షన్ ఐడి ప్రతినిధి మోనిక, ఏఆర్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పాడిపశుల రైతులు సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్. ప్రీతి



**విడవలూరు,జనవరి 20 ప్రభాతవార్త :** మండలం మునలారెడ్డి గుంట గ్రామంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం కార్యక్రమం డాక్టర్. ప్రీతి సోలోమెన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల పశువులు, మేకలు, గొర్రెలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. పశు ఆరోగ్య శిబిరాలలో రైతులు పశువుల వ్యాధులను తెలియపరచి వ్యాధి నివారణకు మందులు, టీకాలు వాడుకోవాలన్నారు. వ్యాధులు పట్ల అధికారులను సంప్రదించి సలహాలతో మందులు వాడాలని రైతులకు ఆమె వివరించారు. జరిగే పశు ఆరోగ్య శిబిరాలు రైతులకు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ కృష్ణంరాజు, ఎల్ ఎస్ ఏ ఎస్ కే షరీనా, టిడిపి నాయకులు నా పూరు హరి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయిస్తాం

**- మేకపాటి దంపతులు**



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి బహుమతుల ప్రధానోత్సవానికి విచ్చేసిన ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారిలను పాఠశాల హెడ్‌మాస్టర్, సిబ్బంది కలిసి పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి ఇబ్బందిగా ఉందని డైనింగ్ హాల్ ఏర్పాటు చేయించాలని కోరడంతో ఉదయగిరి మనది, ఉదయగిరి హైస్కూల్ మనది తప్పనిసరిగా విద్యార్థులకోసం డైనింగ్ హాల్ ఏర్పాటు చేస్తామని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి విద్యార్థులకు హెచ్ఎంకి హామీ ఇచ్చారు.

## జాతీయ ఓటర్లు దినోత్సవం

**పురష్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు కాంపిటేషన్**



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం లోని 7 మండలాలకు సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి, మండలాల విద్యార్థులకు ఓటర్ల దినోత్సవంను పురష్కరించుకుని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సమన్వయంతో విద్యార్థులకు కాంపిటేషన్స్ నిర్వహించడమైంది. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, క్విజ్ విభాగం నందు పోటీలను నిర్వహించి ప్రతి విభాగం నుండి ముగ్గురిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, మండల మెజిస్ట్రేట్, తహసీల్దార్ రామ్మోహన్ భోజనం వసలి కల్పించారు.

## క్రికెట్ రా రాజులు నందిగుంట 11 సిక్సర్ల మోత

**- బౌండరీల వేట**





**వింజమూరు, జనవరి 21, ప్రభాతవార్త** వింజమూరు మండల కేంద్రంలో గంగమిట్ట సమీపంలోని క్రీడా మైదానంలో ముస్లిం మైనార్టీ క్రికెట్ లీగ్ పోటీలలో టోర్నమెంట్ విజేతగా నంది గుంట 11 విజేతగా నిలిచింది. సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఈ టోర్నమెంట్ 10వ తేదీన ప్రారంభమై బుధవారం ఫైనల్స్‌తో ముగిశాయి. విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, మండల వైఎస్సార్‌సిపి కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీటీసీ ముస్లిం మైనార్టీ మండల యువ నాయకులు షేక్ తాటిచెట్ల కాలేశా ఎత్తపు రాజేష్‌రెడ్డి, గణపం బ్రహ్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎంసీఎల్ ముస్లిం మైనార్టీ క్రికెట్ లీగ్ వ్యవస్థాపక నిర్వాహకులు కేజీఎన్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత మైనార్టీ యువ నాయకులు షేక్ అబ్దుల్ సలాం మాట్లాడుతూ సరదాగా యువతను ప్రోత్సహించేందుకు 16 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన ఎంఎంసీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఎలాంటి ఆటకం లేకుండా దిగ్విజయంగా మిత్రులు , మాజీ ఎంపీటీసీ సభ్యులు కాలేశా ఇతర మిత్ర బృందం సహాయ సహకారాలతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వహణకు తన ఆత్మీయ మిత్రులు, బంధువులు సహాయ సహకారాలు ఎంతగానో అందించారన్నారు. అందరి సహాయ సహకారాలతో ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్న ఈ సందర్భంగా జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వింజమూరు ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రాచీన కాలం నుండి ఆనవాయితీగా వస్తున్నాయన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తుంది. కనుక క్రీడలు ప్రతి ఒక్కరు ఆడాలన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. యువత విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకుని క్రీడ ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం క్రికెట్ విన్నర్స్‌గా నిలిచిన నంది గుంట 11 టీంకు ట్రోపి మెడల్స్ అందజేశారు. అలాగే రన్నర్స్‌గా నిలిచిన గంగమిట్ట బాయ్స్ టీంకు ట్రోపి మెడల్స్‌ను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నాని బెస్ట్ బౌలర్‌గా హరికృష్ణ ఎంపికయ్యారు. క్రీడల్లో మొదటి బహుమతిని కేజీఎన్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత అబ్దుల్ సలాం 60 వేల రూపాయలను, ద్వితీయ బహుమతిగా మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి రూ.30వేలు విజేతలకు అతిధుల చేతుల మీదుగా అందజేశారు. క్రికెట్ నిర్వహణ విజయవంతంగా జరిగేందుకు సహకరించిన సల్మాన్ షబ్బీర్ మహమ్మద్ ముషారఫ్ నాయక్ బాజీ నాగూర్ రహంతుల్లా, బాదుల్లా, అబ్దుల్ లతీఫ్‌లను అభినందించారు. అలాగే నిర్వహణకు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు విశ్రాంత జిల్లా వైద్య అధికారి మా శిలామణి, ఇతర నిర్వాహకులకు అభినందనలను తెలియజేశారు. అనంతరం క్రీడాకారులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. క్రీడాకారులు క్రీడా మైదానంలో సంబరాలలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో కరీం, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఏన్టీఆర్ విగ్రహ ఏర్పాటు సమంజసం కాదు



**రాపూరు,జనవరి21ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగువద్ద వున్న ఫైలాన్‌పై అర్ధరాత్రి స్వర్గియ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయడం సమంజసం కాదని రాపూరు మండల వైసిపి అధ్యక్షుడు బొద్దు మధుసూదన్ రెడ్డి అన్నారు.బుదవారం రాపూరులోని పిచ్చిరెడ్డి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్దెలమడుగు సెంటర్‌లో వున్న ఫైలాన్‌పై ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం సమంజసం కాదని ఆయన తెలిపారు. మహానేత ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని విగ్రహం ఏర్పాటు చేసిన విదానం సరికాదన్నారు. ఈ ఫైలాన్ 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎస్.ఎస్. కెనాల్ భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేశారని ఆయన గుర్తుగా ఏర్పాటు చేసిన ఫైలాన్‌పై ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు సరికాదని దీనిపై తెలుగుదేశం పార్టీ ఆలోచించాలని ఆయన అన్నారు. రాపూరు ఉప సర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి మాట్లాడుతూ 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించిన ఫైలన్‌పై వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో సంకల్పించగా ఇప్పటి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సైతం నేషనల్ హైవేపై విగ్రహాలు ఏర్పాటు చేయరాదని వ్యాఖ్యనించారని ఇప్పుడు ఎలా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఆవిష్కరించిన ఫైలాన్‌పై ఎన్టీఆర్ విగ్రహం ఏలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాదమాల పిచ్చి రెడ్డి, వంకివోలు కోటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఖాదర్ భాషా, నాయకులు ఏటూరు మురళీ మోహన్ రెడ్డి, ఏటూరు రమణా రెడ్డి, రమేష్, పోలు మనోజ్ కుమార్ రెడ్డి, శ్రీపురం రాజేష్, సాయి, పెంచలయ్య, దమ్మాయి రమణయ్య, డివి రమణయ్య, గౌస్‌ఫీర్, బాబు, మోసెస్,పి. వెంకటసుబ్బయ్య పలువరు వైసిపి నాయకులు కార్యకర్తలు వున్నారు.

**ప్రజాభిమానంతోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు**

ఆర్ధరాత్రి ఎన్టిఆర్ విగ్రహం ఏర్పాటు చేశారన్న వైసిపి నాయకుల ఆరోపణలపై రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు తీవ్రంగా స్పందించారు. విగ్రహం ఏర్పాటు ఆర్ధరాత్రి అయితే ఎముంది ప్రజల అభిమానంతోనే మహానేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. వైసిపి నాయకులు రాజకీయ అసూయతోనే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ విగ్రహం అనేది తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిక అన్నారు. వైకాపా నాయకుల అరాచకాలను, అడ్డంకులను తట్టుకోని ఎన్టీఆర్ అభిమానులు స్వచ్ఛందంగా ఈ విగ్రహం ఏర్పాటు చేసుకున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు విరుద్దంగా వైఎస్ విగ్రహాలను ఏర్పాటు చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ఇటువంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





**ఆత్మకూరు , జనవరి21 ,ప్రభాతవార్త:** ఆత్మకూరు డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ ఉద్యోగులంతా స్వచ్ఛందంగా భారీ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భానునాయక్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని 150 మంది విద్యుత్ కార్యాలయ సిబ్బంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భానునాయక్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వవచ్చన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఉచిత స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. తమ కార్యాలయ పరిధిలో ఉద్యోగుల సహకారంతో ఈ శిబిరంం నిర్వహించామన్నారు.విద్యుత్ సిబ్బంది తరచూ ప్రమాదాలకు గురైన సమయంలో వారికి రక్తం అవసరమవుతుందని అదే అవసరాన్ని గుర్తించి ఈకార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్స్యూమర్ రైట్స్ ఫోరం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తిరుపాలు హాజరయ్యారు. ఈ శిబిరంలో ఉదయగిరి, కలిగిరి సబ్‌డివిజన్‌ల ఎడిలు కె.సుధీర్,కృష్ణమోహన్‌లు పాల్గొని రక్తదానం చేశారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దినేష్, ఎ.హరికృష్ణ, జమీల బేగం, గంగా సుబ్బయ్య, ఎం.సురేష్, శ్రీనివాసులు, లిఖిత్‌రెడ్డి, శ్రీహరి, వెంకటసుబ్బయ్య, జంగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నికల్ అండ్ కమర్షియల్ సి.హెచ్.ప్రసన్నకుమారి, 150మంది ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. వీరందరికి ఇండియన్ రెడ్‌క్రాస్ నిర్వాహకులు సాధిక్‌హుసేన్, శ్రీనివాసులు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వలయోజన భారత్‌గ్యాస్ కార్యాలయం బుచ్చిలో



**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం ద్వారా ప్రజలకు మంజూరు అవుతున్న భారత్ గ్యాస్‌కి సంబందించిన ఏజన్సీ కార్యాలయం బుచ్చిరెడ్డి పాళెంలో ఏర్పాటు చేసినట్లు గ్యాస్ యజన్సీ యజమాని తన్మయి,మేనేజర్ షేక్.బషీర్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని మున్సిపాల్టీలో డాక్టర్ తిరుమలేష్ సందులో భారత్‌గ్యా స్ కార్యాలయం అని వారు తెలిపారు. ఉజ్వల యోజనపథకం ద్వారా భారత్‌గ్యాస్ తీసుకున్న లబ్దిదారులు గ్యాస్ కనక్షన్‌కు సంబందించి ఏదైనా సమస్యలు ఉంటే గ్యాస్ ఆఫీస్‌లో సంప్ర దించాలని వారు తెలిపారు.9859592266 నెంబర్‌కి పోన్ చేయాలని వారు సూచించారు.

## సూర్య జయంతి,రథసప్తమి వేడుకలలో భాగంగా మొదటి రోజు జ్యోతి ప్రజ్వలన , ప్రవచనాలు



**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయం ప్రక్కన సత్యాన్వేషణ ధ్యాన యోగ ఆద్యాత్మి కేంద్రంలో యోగాగురువు గుబ్బా లక్ష్మీనారాయణ నేతృ త్వంలో జరుగుతున్న సూర్యజయంతి,రథసప్తమి వేడుకలలో భాగంగా మొదటి రోజు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. విశ్వనాథం, హరికథభాగవతార్, వాసుదేవరావు ,అశేషానందస్వామి ప్రవచనాల ద్వారా సూర్యభగవానుడు గురించి,రథసప్తమి విశిష్టత గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## పాతపాడులో ఉచిత పశువైద్యశిబిరం



**చేజర్ల జనవరి 21 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని నాగుల వెల్లటూరు పాతపాడు గ్రామాలలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని బుధవారం పశువైద్యాధికారులు నిర్వహించారు. ఈ సందర్బంగా చేజర్ల మండలం పశువైద్యాధికారి రాజేష్ పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దూడలకు,గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. అలాగే పశు వైద్యాధికారుల సలహాలు సూచనలు పాటిస్తే ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకొండ ఉంటాయన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సహకాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు సిఏజిఎల్ సంస్థ సిఎస్ఆర్ సహకారం

**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** గూడూరులో క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు సహాయ సహకారం అందిస్తామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గూడూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు నివారించేందుకు కీలక చర్య చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు 10 ట్రాఫిక్ బారికేడ్లు అందజేశామన్నారు. రద్దీ ప్రాంతాల్లో, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకు ఈరోజు బారికేడ్లు ఉపయోగపడతాయన్నారు. గూడూరు ఒన్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ ఎం.మనోజ్ కుమార్, ఎస్ఐ పి. శిరీష పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సిఏజిఎల్ సంస్థ చేపడుతున్న సిఎస్ఆర్ కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్బంగా సిఏజిఎల్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో 2200కు పైగా బ్రాంచ్‌ల ద్వారా సేవలందిస్తూ, ప్రతి బ్రాంచ్ పరిధిలో పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన సామగ్రిని సీఎస్సార్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 108 బ్రాంచ్‌ల పరిధిలో ప్రజలకు ఉపయోగపడే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. స్టేషన్‌కు 10 ట్రాఫిక్ బారికేడ్లను సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డివిజన్ డీఎం జగదీష్, ఏఆర్ఐ పుల్లా (ఎల్ ఓ), షేక్ షామీమ్ బాషా (స్టేట్ ఆడిట్ లీడర్), ఏరియా మేనేజర్ వై. సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ సిహెచ్. రవికుమార్, స్థానిక బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఇల్లు కూల్చివేత అడ్డుకున్న కుమార్తె పై దాడి



**తోటపల్లి గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** పేదూరు గ్రామంలో మంగళవారం చోటుచ సుకున్న ఓ వివాదాస్పద ఘటన కల కలం రేపింది. పేదూరు గ్రామానికి చెందిన బండ్ల నాగేశ్వరమ్మ నివాస స్థలములో, ఇంటి భాగం విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, కొందరు వ్యక్తులు దారుణంగా కూల్చివేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న నాగేశ్వరమ్మ కుమార్తె ఘటన స్థలానికి చేరుకుని ఇంటిని కూల్చవద్దని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, ముందుగానే ఇళ్లను కూల్చేందుకు తీసుకొచ్చిన కొంతమంది వ్యక్తులు ఆమెపై దాడి చేశారని ఆమె ఆరోపించారు. మహిళ అన్న విషయాన్ని కూడా పట్టించు కోకుండా దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ దాడిలో గాయపడిన నాగేశ్వరమ్మ కుమార్తెను చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స అనంతరం కోలుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కూల్చివేసిన ఇంటి స్థలం వద్ద బుధవారం బాధిత కుటుంబం మీడియా సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వెల్లడించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో పాటుగా. స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## యద్దల నరేంద్ర రెడ్డిని పరామర్శించిన వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్



**గూడూరు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యద్దల నరేంద్ర రెడ్డి తండ్రి యద్దల వెంకట సుబ్బారెడ్డి ఇటీవలే స్వర్గస్తుల య్యారనే విషయం విదితమే. ఈ విషయమై మంగళపూరులోని యద్దల నరేంద్ర రెడ్డి ని వాసం కు చేరుకొని పరామర్శించిన వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్, గూడూరు నియో జకవర్గ వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు షేక్ కాలేషా లు వారి వెంట వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి, మైనారిటీ నాయకులు షాకీర్, సలీం, అబ్దుల్లాలు పాల్గొన్నారు.

## నల్లబాలెం, సూరాయపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పొదలకూరు, జనవరి 21, ప్రభాతవార్త** పొదలకూరు మండల పరిధి లోని నల్లబాలెం, సూరాయపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధి కారి వి.ప్రతాప్ బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చా రు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం ఉపయోగాలు రైతులకు తెలియజేశారు. నల్లబాలెంలో సాగులోని వరి పంట పొలాలను పరిశీలించి, సామూహిక ఎలుకల నివారణ కుగాను బ్రోమోడీయేట్‌ను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అదే విదంగా సురాయపాలెం గ్రామంలోని సాగులోని వేరుశనగ పంటను పరిశీలించారు. విత్తనం విత్తే రైతులకు ట్రైకోడెర్మవిరిడి 10 గ్రాములు కేజీ విత్తనానికి కలిపి విత్తుకోవటం వలన వేరుకుళ్ళు తెగుళ్ళ శిలింద్రానాలను నివారించుకోవచ్చు అని తెలిపారు. వేరుశనగ పంట విత్తనం నాటిన 24 నుండి 48 గంటల లోపు కలుపు నివారణకు పెండిమెథాలిన్ 30 శాతం ఇసి 1.0 లీటర్/ ఎకరం 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవటం వలన గడ్డి కలుపు కొద్దిగా వెడల్పు ఆకుల కలుపు నియంత్రణ చేసుకోవచ్చు. పంట నమోదు కార్యక్రమం ఆవశ్యకత తెలిపి రైతులు సకాలంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించి పంట నమోదు చేసుకోవాలి అని ఆయన రైతులకు తెలి పారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రాజ మోహన్ రెడ్డి, ప్రణీత్, ఇంద్రజ రైతులు పెంచాలరెడ్డి, చెవురూ బాలయ్య, తురక చెంచురామయ్య, ఛాంపియన్ రైతులు పార్లపల్లి కృష్ణారెడ్డి, దామినేని పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణకు సిపిఎం ప్రచారం



తోటపల్లి గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త మండలం లోని పేదూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఉపాధి చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పేదూరు సిపి ఎం శాఖ ఆధ్వర్యంలో కొలిదిబ్బ సంఘంలో పోస్టర్లను ఆవిష్కరించి, అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి హక్కు కల్పించిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని నేతలు పిలుపునిచ్చారు. ఇది గాంధీజీ ఆశయాలకు విరుద్ధమని, గ్రామీణ పేదల జీవనాధారాన్ని దెబ్బతీసే చర్యలని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, పచ్చ మధు. మండల కమిటీ సభ్యుడు మోచర్ల రాజయ్య, కందిపాటి రవణమ్మ, ఎస్.కే. అజీమా, బొచ్చు చెన్నయ్య, సంగారు వెంకటేశ్వర్లు తదితర శాఖ సభ్యులు, సానుభూతిపరులు, భూ పోరాట సభ్యులు పాల్గొన్నారు. గ్రామీణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఇలాంటి ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని సిపిఎం నేతలు తెలియజేశారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం



**నెల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త– వైద్యం** సర్వైకల్ క్యాన్సర్(గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్) భారిన పడకుండా మహిళలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యశాల చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి.పద్మావతి సూచించారు. బుధవారం నెల్లూరులోని క్యాన్సర్ వైద్యశాలలో సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జనవరి నెలను ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ అవగాహన నెలగా పరిగణించిందని తెలిపారు. 25 ఏళ్ల దాటిన వివాహిత స్త్రీలు సంవత్సరానికి ఒక సారి లేదా మూడేళ్లకు ఒక సారి తెల్లమైల పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే సంవత్సరానికి ఒక సరి పొట్ట స్కాన్ చేయించుకుని సర్వైకల్ క్యాన్సర్ భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి పరీక్షలు తక్కువ ఫీజుతో రెడ్ క్రాస్ క్యాన్సర్ వైద్యశాలలో మహిళలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం 9 సంవత్సరాలు పైబడిన బాల బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేయించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ గీతా ఉషశ్రీ, డాక్టర్ ముత్తు, డాక్టర్ భవాని, డాక్టర్ విష్ణు వర్ధన్ పాల్గొని సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించారు. డాక్టర్ దినేష్, డాక్టర్‌నందిత,పేషెంట్ కౌన్సిలర్ కన్యాకుమారి, శోభ, జూనియర్ డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణలో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోండి



**నెల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త – వైద్యం** ఎయిడ్స్ నియంత్రణలో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఏపీశాక్స్ జాయింట్ డైరెక్టర్ టి. మంజుల పేర్కొన్నారు. బుధవారం జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్కే ఖాదర్ వల్లి అధ్యక్షతన జిల్లాలోని హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణ కేంద్రాల సిబ్బందితో నెల్లూరులోని డీఎఫ్ఐటీ మీటింగ్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ జిల్లాలోని ఐసీటీసీ, పీపీటీసీ, డీఎస్ఆర్సీ, ఏఆర్టీ, టార్గెటెడ్ ఎన్జీవో, లింకు వర్కర్ స్కీం వారు వారికి నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్ధారణయ్యే ప్రతి హెచ్ఐవీ పాజిటివ్ కేసు ఏఆర్టీ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదుచేయించాలని సూచించారు. తద్వారా వారికి త్వరితగతిన వైద్యం అందించవచ్చు అన్నారు. అలాగే హెచ్ఐవీ నిర్ధారణ జరి గిన వారికి త్వరితగతిన ఇండెక్స్ టెస్టింగ్ ప్రాముఖ్యత తెలియజేసి మరికొన్ని హెచ్ఐవీ కేసులను గుర్తిం చాలని తెలిపారు. కొత్త హైరిస్క్ గ్రూపు వారిని గుర్తింపు తద్వారా కమ్యూనిటీలో హెచ్ఐవీ నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ శాక్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**ఉదయగిరి, జనవరి 21, ప్రభాతవార్త** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిధిలోని మేకపాటిగౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల సౌజన్యంతో సీడ్స్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం అవలంబకులు తెలుసుకోవాల్సిన అంశాలపై బీఎస్సీ(హెచ్ఓఎన్ఎస్) చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా విచ్చేసిన రైతు సాధికారిత ప్రాంతీయ సమన్వయకర్త సీహెచ్ రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి 365 రోజులు నేలను పచ్చదనంతో కప్పి ఉంచి ఆచ్ఛాదన ఏర్పాటు చేయడం, రసాయన ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు తదితర రసాయనాలను వాడకుండా ఉండాలన్నారు.కళాశాల శిక్షణ సమన్వయ కర్త డాక్టర్ టి.గోపికృష్ణ, సీడ్స్ సంస్థ ప్రతినిధులు కే.సతీష్, బి.ప్రవీణ్, షేక్ రసూల్, గంగాధర్, సలోమాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవ షాదీ మందిర్ కి మహర్దశ



**కొడవలూరు, జనవరి21ప్రభాతవార్త:** షాదీ మందిర్ కొన్నాళ్ల నుండి సరైన అవస్థలు లేక నిరుపయోగంగా ఏర్పడిందని ముస్లిం సోదరు లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను తెలుపుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే 10 లక్షల రూపాయలతో త్వరలోనే అభివృద్ధి చేసి ముస్లిం సోదరులకు ఉపయోగపడే విధంగా పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ షాదీ మందిరంలో ఎమ్మెల్యే చొరవతో వేగవంతంగా పనులు జరుగుతున్నాయని ముస్లిం సోదరులు అన్నారు. ప్రజలు సమస్యలను తెలిపిన వెంటనే స్పందించే నాయకురాలు ఎవరంటే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అని కొనియాడారు.

## మద్యానికి బానిస కాకండి ఆరోగ్యంగా ఉండండి




**కొడవలూరు, జనవరి 21 ప్రభాతవార్త:** ప్రతి గిరిజన కుటుంబంలో పిల్లలను పెద్దలు చదివించి వారికి మంచి భవిష్యత్తుకు దారి చూపాల్సిన బాధ్యత పెద్దలకు ఎంతైనా ఉందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నార్త్ రాజుపాలెం వినాయక కాలనీలో నివాస ముంటున్న కుటుంబాలకు ఏఆర్టి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బషీర్ ఆధ్వర్యంలో మెంతా తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు, ఐజిన్ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఏఆర్టి డైరెక్టర్ బషీర్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే కుటుంబ యజమాని మద్యం సేవించడం ఆపాలి తద్వారా మందు బాబులకు ఆరోగ్యంతో పాటు కుటుంబాలు సంతోషంగా ఉంటాయని అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు తో పాటు ఆధార్ కార్డు ఉండాలన్నారు. అనంతరం టిడిపి నాయకులు కరకట మల్లికార్జున్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలలో అన్ని విషయాలలో మార్పు రావాలి,ప్రతి ఒక్కరూ సమాజంలో అందరితో సమానంగా బ్రతకాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఓ ప్రియదర్శిని,ఏ ఆర్ డి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హుస్సేన్, యాక్షన్ ఐడి ప్రతినిధి మోనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని జమ్మిపాలెం గ్రామంలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ షబానా మాట్లాడుతూ పశు బీమా సౌకర్యం కూడా పాడి రైతులు ఉపయోగించుకోవాలన్నారు. పశు బీమాకు సంబంధించి 50 శాతం రైతులు చెల్లిస్తే మూడు సంవత్సరాల పాటు పశు వులకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31 వరకు ప్రతి గ్రామంలో పశు వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఆయా గ్రామాల్లోని పాడి రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో దూడలకు, మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. పాడి రైతులు, పశు ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సహాయకులు రైతులు ఉన్నారు.

## ఆటపాటలతో కూడిన విద్య అంగన్‌వాడీ కేంద్రాల్లోనే



**వేగూరు(కోవూరు) జనవరి 21 ప్రభాతవార్త :** చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను కేవలం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అందించడం జరుగుతుందని , దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో మూడవ బుధవారం సామాజిక వేడుకలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య సంసిద్ధత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వీడియోల ద్వారా వివిధ రకాల ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నా మన్నారు. దీని వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి తల్లి సందర్శించి వాటి ఉపయోగాలను స్వయంగా పరిశీలించవచ్చన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మి, ఆయా అన్నపూర్ణ, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## పశుభీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**సంక్రాంతిపల్లి(రాపూరు), జనవరి21ప్రభాతవార్త** రైతులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు భీమాను సద్వినియోగం చేసుకోవాలని సంక్రాంతిపల్లి పశువైద్యశాల వైద్యురాలు డాక్టర్ సుప్రజ కోరారు. బుధవారం మండలంలోని సంక్రాంతిపల్లి, పెనుబర్తి గ్రామాలలో నిర్వహించిన ప్రజా ఆరోగ్య శిబిరాలలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు నాటు పశువులకు సంబందించి రూ.15 వేలకు రూ. 144 చెల్లిం చాలని, మేలు జాతి పశువు 30 వేల భీమాకు రూ. 288 చెల్లించాల్సి వుంటుందన్నారు. ప్రీమియం చెల్లిం చన రైతులకు సంబందించిన పశువులు మరణిస్తే రైతుకు బీమాకు సంబందించిన మొత్తాన్ని చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ పశుబీమా 1 రేషన్ కార్డు లేదా 1 కుటుంబానికి 10 పెద్ద పశువులు, 100 జీవా లకు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 8251 గొర్రెలు, మేకలు, 59 గేదెలు, 77 దూడలకు నట్టల నివరణ మందులు వేశారు. 100 కోళ్ళకు,600 గొర్రెల కు వ్యాధి నిరోధక టీకాలువేశారు. 2 గేదెలకు గర్భకోశ వ్యాధులకుచికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో జెవిఓ రవి, పలువురు రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులన్నారు.

## మిని లారీ ఢీకొని డ్రైవర్ మృతి



**మనుబోలు జనవరి 21 ప్రభాతవార్త** మనుబోలు మండలం బద్దెవోలు క్రాస్‌రోడ్డు సమీపంలో బుధవారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై నుండి ఒరిస్సా వెళు తున్న జీడిపప్పు లారీని నాయుడు పేట నుండి అక్రమ రేషన్ బియ్యం తరలించే మిని లారీ ఢీకొంది. అక్రమంగా రేషన్ బి య్యం తరలించే క్రమంలో వేగంగా వెళుతు ముందు వెళుతున్న జీడిపప్పు లారీని వెనుకవైపు ఢీకొనడంతో అక్రమ బియ్యం తర లించే మిని లారీ డ్రైవర్ మరియప్పస్వామి (37) మృతి చెందా డు. సమాచారం అందుకున్న మనుబోలు పోలీసులు సంఘటనా స్థలనాకి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**డాక్యుమెంట్ పోయినది**

తేది. 03.09.1992న దస్తవేజు నెం. 630/1992గా కొనుగోలు చేసిన ఆస్థికి ఒరిజినల్ డాక్యుమెంటు తేది. 11.01.2026 న బుచ్చిరెడ్డి పాలెం బస్టాండ్ సెంటర్ వద్దకు జిరాక్సు తీసుకోవడానికి వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల తెలియజేయగలరు. **పోలిరెడ్డి సుధాకర్ రెడ్డి**, సెల్: 9490967017

## ఇంటి పన్నులు వేగవతం చేయాలి



**కోట,జనవరి 21 ప్రభాతవార్త** మండలంలోని 16 స్వర్ణ పంచాయతీల్లో ఇంటి పన్నులను ఆయా పంచా యతీల కార్యదర్శిలు వేగవంతం చేయాలని ఎంపిడివో దిలీప్ కుమార్ కోరారు. బుదవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వ హించారు. పన్ను వసూళ్లల్లో కార్య దర్శులు ప్రజల ఇళ్లకు వేళ్లి అడగాలని సూచించారు. అదే క్రమంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలను కూడా సకాలంలో పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటి ఎంపిడివో అల్లీభాష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కిరణ్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి



**కావలి, జనవరి 21 ప్రభాతవార్త** : కావలి సిపిఐ సీనియర్ నాయకులు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మండ్ల వెంక టేశ్వర్లు కుమారుడు మండ్ల కిరణ్‌కుమార్ మృతిచెందడం జరిగింది. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి బుధవారం కావలి ఇందిరాగన్‌లోని వారి స్వగృహానికి వెళ్లి కిరణ్‌కుమార్ పార్థీవ దే హాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తనసానుభూతిని తెలియజేసి మృతికిగల కార ణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలానిబాషా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లీ అంకయ్య, యూనియన్ అధ్యక్షులు వై.ఆదినారాయణ, కార్యదర్శి టి.వెంకటేష్, సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి దమ్ము దుర్గాబాబు పాల్గొన్నారు.

## కోటలో నేత్ర వైద్యశిబిరం



**కోట,జనవరి 21 ప్రభాతవార్త** మేజర్ పంచాయతీలోని కోటలోని శ్రీలక్ష్మి గిరిజన కాలనీలో బుధవారం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి.రావు పొండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని మండల తహిసీల్దార్,కె.జయజయరావు ప్రారంభించారు. మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరుతో సంస్థను స్థాపించి వారిపేరుతో సేవా కార్యక్రమాలను చేయడం ఎంతోనై అభినందనీయ మన్నా రు. శిబిరంలో రమేష్ వైద్య నిపుణులు 200 మంది వైద్య పరీక్షలు చేశారు.ఆసంస్థ చైర్మెన్ ఎం.లీలామోహన్‌కృష్ణ, కార్యదర్శి, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## మద్దాలి ట్రస్టుచే ఆర్థిక సహాయం



**కోట, జనవరి 21 ప్రభాతవార్త** కోటలోని ఆకుతోట దిబ్బకు చెందిన కృష్ణపట్నం సర్వోజనమ్మ మృతి చెందారు.ఆమేరకు బుధవారం సమాచారం తెలుసుకున్న మద్దాలి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయంను సర్వోజనమ్మ కుటుంభసభ్యులుకు ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్‌బాబు, తూపిలి రాధాకృష్ణారెడ్డిలు అంద చేశారు.వారు మాట్లాడుతూ మద్దాలి సర్వోత్తమరెడ్డి ట్రస్టు ద్వారా సహయ కార్యక్రమాలు నిరంతరం కొన సాగిస్తామన్నారు. ట్రస్టు ప్రతినిధులు సుధీర్‌కుమార్‌రెడ్డి, సుహాసిని, మర్రి అనిల్, నాగార్జున, నీలిమ, పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయం అందుకోండి ఇలా..!

**కోట, జనవరి 21 ప్రభాతవార్త** అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్యం పొందలేని నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుంది. వైద్య చికిత్సల అనంతరం ఖర్చులు, రసీదులు ఎమ్మెల్యేలకు అందజేయాలి. వారి సిఫార్సుతో సీఎంఓకు అందజేస్తారు. అక్కడ రసీదులు పరిశీలన పూర్తయ్యాక దరఖాస్తుదారుల పేరిట చెక్కులు జారీ చేస్తారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు వారాలకు ఒకసారి చెక్కులు విడుదల అవుతుండటంతో బాధితుల చేతికి త్వరగానే నగదు అందుతుంది. సహాయం పొందేందుకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు అర్హులు. తెల్ల రేషన్‌కార్డుదారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. సాయం కోరే వారు ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రం, చికిత్స ఖర్చుల వివరాలు తెలియజేయాలి. చికిత్స పూర్తయితే ఆ వివరాలు, ఖర్చులు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు తుది రసీదులు సమర్పించాలి. బ్యాంకు ఖాతా సంఖ్య, ఆధార్ సంఖ్య జిరాక్స్ పత్రాలను వైద్య ఖర్చుల రసీదులకు జత చేయాలి. దరఖాస్తులు కలెక్టర్‌కి, తహశీల్దార్ కార్యాలయాలతో పాటు ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులను కార్యాలయ సిబ్బంది పరిశీలించి వైద్య ఖర్చులు అవసరాన్ని బట్టి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



**కావలి, జనవరి 21 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆకలి తీర్చే మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం చాలా అన్యాయమని పట్టణ సిపిఎం కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ 2005లో వామపక్ష పార్టీలు ఎంపిలు పార్లమెంటులో పోరాడి ఉపాధి హామీ చట్టాన్ని సాధించారని నూతన చట్టం ద్వారా గ్రామీణ పేదలు జీవనాధారం చాలా దెబ్బతింటుదని తెలిపారు. పోరాడి సాధించిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు సడలింపు చేసి ఉపాధి హామీ చట్టం మార్పులపై సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వచ్చేనెల 12న నిర్వహించబోయే కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు బి.క్రిష్ణయ్య, వై.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా గ్యాస్ పైపు లైన్ సమీపాన ఎటువంటి పనులు చేపట్టరాదు : థింక్ గ్యాస్ యాజమాన్యం




**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని జనా ర్ధన్ రెడ్డి కాలనీలోని థింక్ గ్యాస్ (గతంలో ఏపీ అండ్ జి ప్రథమ్ అని పిలిచేవారు) వేసిన సహజ వాయువు పైపులైన్ ఇటీవల గూ డూరు పట్టణంలోని జనార్దన్ రెడ్డి కాలనీలోని ఏజిపి ప్రథమ్ ద్వారా వేయబడిన గ్యాస్ పైప్ లైన్ బోర్ పాయింట్ కోసం ప్రయత్నిస్తున్న ఇంటియజమాని చేపట్టిన తవ్వకాల కారణముగా పాడైంది. కంపెనీ సిబ్బంది మాట్లాడుతూ ఈ సంఘటన కంపెనీకి ముందస్తు సమాచారం లేకుండానే జరిగిందన్నారు. దీనితో థింక్ గ్యాస్ ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. ప్రస్తుత ఐపీసీ సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం ఈ తరహా అనధికార నష్టం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.25 కోట్ల వరకు జరిమానా విధించదగిన నేరం అన్నారు. 32 ఎంఎం మీడియం డెన్సిటీ పాలిథిలిన్ భూగర్భ సహజ వాయువు పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను తిరుపతి జిల్లాలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) నెట్‌వర్క్‌కు అధికారిక సంస్థ అయిన థింక్ గ్యాస్ వేసిందన్నారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కంపెనీ వెంటనే పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభించేలా చేస్తోందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనిని ప్రారంభించాలని ప్రణాళిక చేసుకుంటే, వారు డయల్ బిఫోర్ యుడిగ్ కాంటాక్ట్ నంబర్ ద్వారా నగర మున్సిపల్ అధికారులకు లేదా నగర గ్యాస్ పంపిణీ సంస్థకు తెలియజేయాలన్నారు. థింక్ గ్యాస్ కోసం టోల్ ఫ్రీ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999, గృహ వినియోగం కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జీ) రవాణా వినియోగదారులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ) సరఫరా చేయడానికి కంపెనీ జిల్లాలో పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. రూట్ మార్కర్లు, హెచ్చరిక సంకేతాలు, అత్యవసర సమాచార బోర్డు యొక్క స్పష్టమైన దృశ్యమానత ఉన్నప్పటికీ, తవ్వకం పనిని పర్యవేక్షించేవారు తవ్వకం ప్రారంభించే ముందు థింక్ గ్యాస్‌కు తెలియజేయడంలో లేదా ఏదైనా సంఘటన తర్వాత నివేదికను అందించడంలో నిర్ల క్ష్యం వహించారన్నారు.ఈ సంఘటన మరోసారి తృతీయ పక్షాలుభవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి కఠినమైన చర్యల అవసరాన్ని నొక్కి చెబుతుంది. చట్టాన్ని అనుసరించడం, అటువంటి నిర్లక్ష్యాన్ని నివారించడం యొక్క ప్రాముఖ్యతను వెల్లడిస్తుంది.

## నేడు మెగా జాబ్ మేళా

**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కలశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సింహాద్రి తెలిపారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు టాటా ఎలక్ట్రానిక్స్, హుసర్, టి.వి.ఎస్, ఎంఆర్ఎఫ్, డైకిన్, బ్లూ స్టార్‌లో ఉద్యోగ అవకాశం కలవు అన్నారు. 8వ తరగతి నుండి పీజీ వరకు అర్హులు అన్నారు. వయసు 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలు కల్గి ఉండాలన్నారు. అర్హత సాధించిన యువతీ, యువకులకు నెల జీతం 13 వేలు నుండి 20 వేల రూపాయలు వరకు ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆధార్‌కార్డు, బయోడేటా,సర్టిఫికెట్స్‌తో తప్పని సరిగా హాజరుఅవ్వాలన్నారు.మరెన్ని వివరాలకొరకు మొబైల్‌నెంబర్7639224721ను సంప్రదించాలన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**సైదాపురం, జనవరి 21, ప్రభాతవార్త** మండలంలోని రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని గిద్దలూరు, కమ్మవారిపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వేసిన వరి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అన్నదాత సుఖీభవ నగదు జమ అవడం జరుగుతుందని అన్నారు. స్థానిక రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి మీ పాస్ బుక్, ఓటీపీ ఆధారిత మొబైల్‌ను వెంట తీసుకెళ్లి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం వరిలో విత్తన శుద్ధి చేసుకోవడం వలన ఎటువంటి చీడపీడ సమస్యలు 21 రోజుల వరకు కూడా ధరిచేరవని, అలాగే ఎలుకల నివారణ విధానాలను రైతులకు ఆమె అవగాహన కల్పించారు.

## క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు



**సైదాపురం, జనవరి 21, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారం చేయడం జరుగుతుందని తహసీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. వన్‌మంత్-వన్ విలేజ్- ఫోర్ విజిట్స్‌లో భాగంగా మండల పరిధిలోని చాగణం గ్రామంలో రెండో విడతగా రెవెన్యూ,ఇతర సమస్యలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుళాయి కనెక్షన్లు, డ్రైనేజ్ కనెక్షన్లు తొలగింపు, ఆస్తుల జప్తుకు చర్యలు: కమిషనర్ వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** మొండి బకాయిదారులకు సంబంధించిన కుళాయి కనెక్షన్లు, డ్రైనేజ్ కనెక్షన్లు తొలగించేందుకు ఆస్తుల జప్తు చేసేందుకు వెనకాడవద్దని కమిషనర్ వైఓ.నందన్ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. బుధవారం మూలాపేట పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు ఇచ్చారు. నగరపాలక సంస్థకు రూ.10వేలు పైన ఆస్థిపన్ను బకాయిలు ఉన్న మొండి బకాయి దారుల నివాస ప్రాంతాలకు ప్రత్యక్షంగా వెళ్ళి కలవాలన్నారు. వారి వద్ద నుంచి పూర్తి స్థాయిలో పన్నులువసూలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన సమయానికి బకాయిలను వందశాతం వసూలు చేసేందుకు ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకోవాలని వార్డు సచివాలయ అడ్మిన్, కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. నగర పాలక సంస్థ ఎస్ఈ, రహంతుజాని, టిపిఆర్ఓ వాసుబాబు, రెవెన్యూ విభాగం అధికారులు, కార్య దర్శులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 21, ప్రభాతవార్త** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ తిక్కన ప్రాంగణంలో బాల్య వివాహ ముక్త భారత్ - 100 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ, సమగ్ర బాలల సంరక్షణ పథకం సంయుక్తంగా కలిసి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎల్ఎస్ఏ సెక్రటరీ కే వాణి విచ్చేయగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని హే నా సుజన్ జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ సెక్రటరీ కే.వాణి మాట్లాడుతూ పిల్లలు చదువుకొని అభివృద్ధి చెందాలి చదువుని మధ్యలో ఆపి బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా, ఆర్థికంగా, బాలికలు నష్టపోతున్నారని బాల్య వివాహాలు చేసుకోకుండా కుటుంబంలో బాల్యవివాహాలు చేయడానికి తల్లిదండ్రుల ప్రోత్సహించిన చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, 15100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి అని బాలికలకు తెలియజేశారు. జిల్లా స్త్రీ, సంక్షేమ సాధికారితాధికారిణి, బి హేనా సుజన్ మాట్లాడుతూ బాలికలు స్కూల్ కి 15, 25 రోజులు కంటిన్యూగా ఎవరైతే సెలవు పెట్టినారు అలాంటి తోటి స్నేహితులను గుర్తించి వారి యొక్క వివరాలను స్కూలు యాజమాన్యానికి తెలియచేసినయినా వారికి ఏమైనా వివాహం నిచ్చినట్లైతే జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అక్కడకు వచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి వివాహాలను రద్దుచేసి ఆ బాలికను చదువుకునేలాగా చూస్తారని కావున తోటి స్నేహితులకు ఇలాంటి ఇబ్బందులు వచ్చినట్లయితే వాటిని వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని బాలికలకు తెలియజేశారు. బాల్య వివాహాల కారణాలు,బాల్య వివాహాలు బాలికలపై చూపే ప్రభావాలు,బాలికల హక్కులు, రక్షణ చట్టాలు,సమాజంలో బాలికలు ఎదుర్కొనే సమస్యలు, బాలికలు సంబంధించిన చట్టాల పైన అవగాహన గురించి, ఏదైనా సమస్య వస్తే బాలికలు 112 గాని 1098 నెంబర్‌కు గాని ఫిర్యాదు చేసిన వెంటనే వారికి రక్షణగా జిల్లా బాలల సంరక్షణ విభాగం ఉంటుందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ ఐ. శ్రీనివాసరావు ఎన్జీవోస్ జిల్లాలో బాలివివాహాల పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని దానికి ప్రభుత్వ శాఖల అందరూ సహకారం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డిఈఓ బాలాజీ రావు, లేబర్ డిపార్ట్మెంట్, విజయకుమార్ రెడ్డి సర్వ శిక్ష అభియాన్ ఏఎల్ఎస్ఓ రమేష్, డిజెబుల్ డిపార్ట్మెంట్ ఏడి ఏహెచ్‌టియు నుండి సతీష్ తదితర అధికారులు పాల్గొని బాల్య వివాహాలను నిర్మూలించేందుకు విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ చేయించారు.

## జగనన్న కాలనీలకు మౌళిక వసతులు ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యే ప్రశాంతమ్మ జగనన్న కాలనీలు ఒక్కసారి చూడండి



**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త** గత ప్రభుత్వం జగనన్న కాలనీలు ఏర్పాటు చేసింది. కానీ మౌళిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ళు కట్టుకున్న వారు,డ్రైనేజిలు లేక నీళ్ళు పోయేందుకు వీలు లేక ఇండ్లముందే మురికి గుంటలు పెట్టుకొని నానా అవస్థలు పడుతున్నారు.రోడ్లు కూడా లేక గుంతమ యమైన రోడ్లులలో నడుస్తు నానా ఇబ్బందులు పడుతున్నారు. కోదండరామస్వామి దేవస్థానం వెనుక,మంగళకట్ట కాలనీ ఒక్కసారి పరిశీలించి ముందు ప్రధానమైన సిమెంట్‌రోడ్డులు,డ్రైనేజిలు కట్టించాలని ప్రజలు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కోరుతున్నారు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి



**కావలి, జనవరి 21 ప్రభాతవార్త :** ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులను అభివృద్ధి చేయడానికి ప్రవేశపెట్టిన ఫీజు రీ ఎంబర్స్‌మెంటు బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భోరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త సి.శారధ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్టణంలో ఆంధ్రా యూనివర్శిటి విద్యార్థులు హాస్టల్ ఫీజులు చెల్లించకపోవడంతో ఆ విద్యార్థులకు హాస్టల్ మెస్‌లో భోజనం పెట్టకుండా రెండు రోజులుగా పస్తులకు గురి చేయడం అమానుషం అన్నారు. రీ ఎంబర్స్ మెంట్ వచ్చాక ఫీజులు చెల్లిస్తామని ఎంత వేడుకున్నా ఆ విద్యార్థులకు భోజనం పెట్టకుండా మెస్‌కు తాళాలు వేయడం అత్యంత దారుణం అన్నారు. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే విద్యార్థులకు భోజనం కపెట్టకుండా శిక్షవేయడం అన్యాయం అన్నారు. దీనిపై స్టూడెంట్‌ఫెడరేషన్ విద్యార్థులు ఆందోళన చేయడం అభినందనీయం అన్నారు. తక్షణమే పేద విద్యార్థులకు ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించి పస్తులకు గురికాకుండా పేద విద్యార్థుల చదువులు కొనసాగేలా విద్యాశాఖ అదేశాలు ఇవ్వాలన్నారు.

## తిరుమలకు పాదయాత్రతో బయలుదేరిన స్వాములు




**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తిరుమలకు పాదయాత్రను ఆలయం నుంచి చేపడుతూనే ఉన్నామన్నారు. గ్రామ సుభిక్షంగా ఉండాలని, రైతులు ప్రజలు సంతో షంగా ఉండాలని ఆ దేవదేవునికి వేడుకుంటూ ఈ పాదయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పాదయాత్రకు రుత్వికులు భాను స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## మినీ స్టేడియంకు గొట్టిపాటి కొండపనాయుడు పేరుపెట్టాలి



**కావలి, జనవరి 21 ప్రభాతవార్త :** కావలి ఉదయగిరి రోడ్డులోని మున్సిపల్ మినీస్టేడియంకు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు పేరును పెటాటలని విజయవాడలోని ఏపి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో బోర్డు ఛైర్మెన్ రవినాయుడును, రాష్ట్ర బిజెపి నాయకులు కంచర్ల మురళీక్రిష్ణనాయుడు తన ప్రతినిధి బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువలతో ఘనంగా సత్కరించి కోరడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల మురళీక్రిష్ణ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన సీనియర్ రాజకీయ నాయకుడు దివంగత నేత గట్టిపాటి పేరును స్టేడియంకు పెట్టడం సముచితంగా ఉంటుందన్నారు. 1972లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి శాసనభకు ఎన్నికైన ఘనత గొట్టిపాటిది అన్నారు. అలాంటి వ్యక్తి పేరుపెట్టడం రాబోయే తరాలు ఆయనను గుర్తుంచుకునేలా చేస్తుందన్నారు. ఈనెల 25న ఆయన వర్ధంతి కూడా ఉందని తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరం పశువులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు



**మనుబోలు జనవరి 21 ప్రభాతవార్త** పశుపోషకుల సంరక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 31 వరకు చేపట్టిన పశు ఆరోగ్య వైద్యశిబిరాలలో భాగంగా బుదవారం మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. 16 పశువుకలకు సాధారణ చికిత్సలు 22 పశువులకు చూడి పరీక్షలు,12 పశువులకు గర్భకోశ వ్యాదుల చికిత్స 388 గేదలకు దూడలకు 10 ఆవులకు,110 గొర్రెలకు 80 మేకలకు కోళ్ళు పరాన్న జీవుల నియంత్రణ ,డీవార్మింగ్ నట్టల నివారణ మందులు అందించడం జరిగింది. ప్రతి గ్రామంలో ప్రణాళిక ప్రకారం జరపబడుతున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వీరంపల్లి పశువైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ షరీఫ్ కోరారు. పెయ్యదూడల ఉత్పత్తితో పాల దిగుబడి పెంచేందుకు సబ్సిడిపై 150కి అందిస్తున్న వెయ్యి దూడల కృత్రిమ గర్భదారణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు తెలిపారు.మనుబోలు పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ గురవారెడ్డి. మాట్లాడుతు ప్రభుత్వం ఈ 13 రోజులలో ఏకకాలంలో పశువులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వాటి అకాల మరణాలతో జరిగే ఆర్థిక సష్టాన్ని నివారించేందుకు పశుభీమా పథకాన్ని ఒకే సారి అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం పశు ఆరోగ్య శిబిరాలకు సంబందించి ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది హామీద్,వవన్‌శీనయ్యబాబు,పాడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫార్మ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జంతవులను నియంత్రింణకు ప్రత్యేక డ్రైవ్

### వెటర్నరీ డాక్టర్ మదన్‌మోహన్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 21 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ వైద్యులు మదన్‌మోహన్ నేతృత్వంలో వీధుల్లో సంచరించే పశువులు, శునకాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే జంతువులను నియంత్రించే క్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. స్థానిక గుప్తా పార్కు వాకర్స్ రోడ్డు, ఇరగాలమ్మ గుడి ప్రాంతాలలో రోడ్లపై సంచరిస్తున్న ఐదు పశువులను కల్లూరుపల్లి గోశాలకు తరలించారు. స్థానిక నిప్పు సెంటర్, బాలాజి నగర్, బుజబుజ నెల్లూరు, రాజరాజేశ్వరిగుడి ప్రాంతాలలో 12 వీధి శునకాలను స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబిసి సెంటర్‌కు తరలించారు.

## వేమన పద్య పోటీల విజేతలను అభినందించిన ఎంఇఒ



**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త** తెలుగు సాహిత్యంలో వేమన శతకం ఒక కీర్తి కిరీటమని ఎంఇఒ దిలీప్‌కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వేమన పద్య పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. మాట్లాడుతు వందల సంవత్సరాల క్రితమే సమాజంలోని విలువలను పద్యరూపంలో అందజేసిన వ్యక్తి వేమన అని తెలిపారు. శతకం సమాజ మార్గదర్శకంగానే నిలిచిందని తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా వేమన పద్యపోటీలకు సహకారం అందిస్తున్న వేమన పౌండేషన్ అనంతపురం అధ్యక్షులు హరినాద్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. మాతృభాషకు ఆదరణ తగ్గుతున్న నేటి రోజులలో వేమన పద్యాలు పిల్లలు నేర్చుకోవడం ఆనందంగా ఉన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత, వేమన పురస్కార గ్రహీత గండికోట సుధీర్‌కుమార్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరీ, రమణమ్మ, వసంత,రాధిక, నిరంజన్ లక్ష్మీ, సిఆర్ఎంటిఎస్ మల్లీశ్వర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోవూరులో ప్రారంభమైన దోమల నివారణ



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలో దోమల నివారణకు పంచాయతీ పాలకవర్గం కార్యదర్శి నడుం బిగించారు. ఈ మేరకు గత రెండు రోజులుగా కోవూరు పంచాయతీ పరిధిలోని వార్డుల్లో ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపడుతూ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజలు ప్లాస్టిక్ కవర్లను, చెత్తాచెదారాలను కాలువలో వేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబు ద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బు ధవారం సీబీ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆకుకూరలు తప్పక తీసు కుంటే వారిలో ఐరన్ శాతం మెరుగుపడుతుందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి చిన్నారులకు ఆహారపు అలవాట్లు, హ్యాండ్‌వాష్, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయాలు, తల్లులు, గర్భవతులు ఉన్నారు.

## షాపుల యాజమానులు సహకరించాలి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి బజార్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కాలువలు ఉన్నాయని, వాటిని ఈ నెల 27 నుంచి పూడిక తీసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ కాలువల్లో పడిక తీస్తున్న దృష్ట్యా ఈ నెల 25వ తేది లోగా కాలువలపై షాపులు ఏర్పాటు చేసుకున్న వారు స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. లేనిపక్షంలో పంచాయతీ ఆధ్వర్యంలో జేసీబీ ద్వారా అటువంటి షాపులను తొలగించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని షాపుల యాజమానులు పంచాయతీకి సహకరించాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన కాకాణి నల్లపురెడ్డి





**కావలి, జనవరి 21 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప కుమార్‌రెడ్డి ఇటీవల బైపాస్‌హార్ట్ ఆపరేషన్ చేయించుకొని కొద్దిరోజులు బెంగుళూరులో విశ్రాంతి తీసుకొని బుధవారం కావలిలోని ఆయన నివాసానికి మొట్టమొదటిసారి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, కావలి నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్దసంఖ్యలో ఆయనను కలసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నన్ను పరామర్శించేందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరినీ ఆప్యాయంగా పలకరించడం జరిగింది.

## చిట్టెం సుబ్బయ్య ఉత్తరక్రియలకు హాజరైన ప్రముఖులు



**మర్రిపాడు , జనవరి21 ,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం డిసిపల్లి గ్రామంలో బుధవారం వార్త రిపోర్టర్ చిట్టెం శ్రీనివాసులు తండ్రి చిట్టెం సుబ్బయ్య ఉత్తరక్రియల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరై చిట్టెంసుబ్బయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి అంబటి కృష్ణారెడ్డి, ఆత్మ కూరు వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, జిల్లా వైఎస్ఆర్‌సిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర పంచా యతీ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మర్రిపాడు మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, నియో జకవర్గ వైసిపి నాయకులు , ఎపిడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకా మస్తాన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమవా వెంకటసుబ్బయ్య, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## మాజీ మంత్రి ప్రసన్న నివాళులు



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు కల్లూరు రమణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బుధవారం జమ్మిపాలెం గ్రామానికి మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి వెళ్లి రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యరటపల్లి మీరారెడ్డి, గండవరపు వసంత్‌కుమార్ రెడ్డి, పొన్నవోలు సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి జెట్టి శ్రీనివాసులురెడ్డి, నందగోపాల్, తదితరులు ఉన్నారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి



**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయా దికారిణి టి. రజని అన్నారు. మండలం పా టూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విష యాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తమ తమ ప్రాంతాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో గానీ, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గానీ తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్ డబ్బులు జమ అవుతాయన్నారు. రైతులకు తెగుళ్ల , తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభ, చందన, ఏఈవో శిరీష, రైతులు ఉన్నారు.

## నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోమెగా వైద్య శిబిరం




**నెల్లూరు, జనవరి 21, ప్రభాతవార్త- వైద్యం** ఈరోజుఅనగా బుధవారం నవజీవన్ స్వ చ్చం ద సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో నెల్లూరు లోని దీన దాయాలనగర్,శుభాన్ నగర్‌లకు కలిపి మెగా వైద్య శిబిరం,సచివాలయం సహ కారంతో ఆధార్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవజీవన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ సహదేవయ్య సంస్థ డైరెక్టర్లు విక్టోరియా,లావణ్య హాజరై కార్యక్రమంలో సేవలు వినియో గించుకొనిన వారికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సునీల్ కిసాన్ నగర్ వైద్య అధికారిని డాక్టర్ ధనలక్షి మ్మ రోగులను పరీక్షించి ఉచితం గా మందులు అందజేశారు. సచివాలయం వెల్ఫేర్ అధికారి క్షమిముల్లా ఆధార్ లేని వారికి డామిసిల్ ధ్రువీకారణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం యానాదులు హక్కుల రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల రవి P4 విజన్ నెల్లూరు అర్బన్,రూరల్ అధికారులు, ప్రాథమిక వైద్య కేంద్రం సూపరవైజర్లు, ఏ ఎన్ఏంలు, ఆశా కార్యకర్తలు నవజీవన్ కోఆర్డినేటర్‌లు కార్యకర్తలు, మునిసిపల్ శానిటేషన్ సూపర్‌లు, ఏ పి సాక్స్ IDU సిబ్బంది, హాజరు అయ్యారు.

## వీరి చలపతిరావును కలిసిన వైకాపా యువత



**కొడవలూరు,జనవరి 21 ప్రభాతవార్త:** మండలం నార్త్ రాజుపాలెం వి సి ఆర్ అతిథిగృహం నందు నెల్లూరు డీసీఎంఎస్ మాజీ చైర్మెన్, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావును కొడవలూరు మండల యువజన విభాగ నూతన అధ్యక్షుడుగా నియమితులైన సందర్భంగా దేవన బోయిన నాగేంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల సేవాదళ అధ్యక్షుడు దేవన బోయిన శివకుమార్, చెముకుల హజరతయ్య, నల్లవుల నరేష్, ముచ్చు వంశీ, గుర్రం సునీల్, చల్ల కొలుసు కార్తీక్, బక్కముంతల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవ కిట్లు పంపిణి



విడవలూరు, జనవరి 21 ప్రభాతవార్త: జాతీయ ఓటర్ దినో త్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాల యంలో బూత్ లెవెల్ అధికారులకు తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఓటర్ దినోత్సవ ప్రచారం కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా విఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన జరిగే జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా 18 ఏళ్ల నిండిన యువతి,యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మండలంలో ఓటు హక్కుకు పొందుటకు వయస్సు ఉన్న యువతకి బూతు లెవల్ అధికారులు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.